RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -295 పేజీలు - 08 వెల - 04/-

మంగళవారం 9 సెప్టెంబర్ 2025

# క్యాన్సర్ కు వ్యాక్సిన్

**వైద్య రంగంలో సంచలనం.. క్యాన్సర్‌ను ఎదుర్కొనే టీకాను అభివృద్ధి చేసిన రష్యా**




**ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీ ఆధారంగా**

**'ఎంటర్‌మిక్స్' టీకా తయారీ**

**క్యాన్సర్ కణితుల పెరుగుదలను 80 శాతం వరకు తగ్గించినట్టు వెల్లడి**

**తొలుత పెద్దప్రేగు క్యాన్సర్‌పై ప్రధానంగా దృష్టి**

**మెదడు, చర్మ క్యాన్సర్లకు కూడా టీకాలపై పరిశోధనలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్8ఆంధ్ర ప్రగతి**

ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ రష్యా శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ఒక సరికొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశామని, అది ప్రస్తుతం వాడుకకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. రష్యాకు చెందిన ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ఎంబీఏ) ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. మిగతాది 2లో...

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్



**ఎన్‌డిఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్..**

**ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి**

**ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం**

**సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్**

**సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్8ఆంధ్ర ప్రగతి**

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు.

# భారత్ ఫస్ట్ మా నినాదం



**ఎన్డీఏ కూటమి అభ్యర్థికే మా ఓటు**

**కూటమిలో ఉంటూ ఇతరకు ఓటెలా వేస్తాం**

**ఉపరాష్ట్రపతి అయినా..మరే ఎన్నికైనా ఒకే నిర్ణయం**

**హిందీ నేర్చుకోవడంలో తప్పులేదు...**

**విద్యార్థులు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు**

**ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ లో మంత్రి లోకేశ్**

అమరావతి,, **సెప్టెంబర్ 8 ఆంధ్ర ప్రగతి**

తమ పార్టీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి ఎల్లప్పుడూ మద్దతు చేస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కి తమ మద్దతు ఉంటుందన్నారు. టీడీపీ ఎన్డీఏలో చేరిందని, మేము ఈ కూటమికి నిబద్ధతతో మిగతాది 2లో...

# ఎపిలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

**టిటిడి ఇవోగా మరోమారు అశోక్ కుమార్ సింఘాల్**

**జిఎడి కార్యదర్శిగా శ్యామలారావు నియామకం**

**అమరావతి, సెప్టెంబర్ 8 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా సింఘాల్‌ను నియమించారు. గతంలోను సింఘాల్ టిటిడి ఇవోగా పనిచేశారు. మరోమారు ఆయనకు అవకాశం ఇవ్వడం గమనార్హం. ఇకపోతే శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్‌రామ్‌ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్‌లాల్‌ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు వినయ్ చంద్‌ను రిలీవ్ చేసింది.అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది. మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా




అశోక్ కుమార్ సింఘాల్ ముఖేష్ కుమార్ మీనా

ఎం.వి.శేషగిరి బాబు బదిలీ చేసింది. ఆయనకు లేబర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇక వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎంటీ-. కృష్ణబాబును.. రోడ్లు, భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు.

మిగతాది 2లో...

# నేపాల్‌లో రణరంగం..

**సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి**



# ఉల్లికి మద్దతు ధర ఇవ్వాలి

**నా కొడుకు రాజకీయాల్లోకి వస్తాడు: వైఎస్ షర్మిల**

**కొడుకుతో కలసి ఉల్లి మార్కెట్ సందర్శించిన షర్మిల**

కర్నూలు,, **సెప్టెంబర్ 8 ఆంధ్ర ప్రగతి**

అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ-అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మిగతాది 2లో...




# రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

**నడ్డాతో మాట్లాడిన సిఎం చంద్రబాబు**

**ఉల్లిని సకాలంలో కొనేగోలు చేయాలని ఆదేశం**

**అధికారులతో సమీక్షించిన చంద్రబాబు**

అమరావతి, **సెప్టెంబర్ 8 ఆంధ్ర ప్రగతి :** రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు- అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు- అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారుమిగతాది 2లో...



# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

**గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సీఎం రేవంత్**

**ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం**

**ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు**

**మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం**

**మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి**

**తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం**

హైదరాబాద్, **సెప్టెంబర్ 8 ఆంధ్ర ప్రగతి**

హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు- సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మిగతాది 2లో...




# కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా?

**పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్**

**అందరితో చర్చించిన తరవాతే కెసిఆర్ నిర్ణయం**

**మీడియా సమావేశంలో కెటిఆర్ విమరంశలు**



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# క్యాన్సర్ కు వ్యాక్సిన్

**(మొదటి పేజీ తరువాయి)**

'ఎంటర్‌మిక్స్' అని పేరు పెట్టిన ఈ వ్యాక్సిన్‌పై ఏళ్ల తరబడి పరిశోధనలు నిర్వహించినట్టు ఎఫ్ఎంబీఏ అధిపతి వెరోనికా స్క్వోర్ట్సోవా తెలిపారు. మూడేళ్ల పాటు జరిపిన ప్రీ-క్లినికల్ ప్రయోగాల్లో ఈ టీకా అద్భుతమైన ఫలితాలను ఇచ్చినట్టు ఆమె వివరించారు. ఈ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమని, ఎంతో సమర్థవంతంగా పనిచేసిందని చెప్పారు. కొన్ని రకాల క్యాన్సర్లలో కణితుల పెరుగుదలను 60 శాతం నుంచి 80 శాతం వరకు తగ్గించిందని, ప్రయోగాలకు గురైన జీవుల మనుగడ రేటు కూడా గణనీయంగా మెరుగుపడిందని ఆమె పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో కొన్ని వ్యాక్సిన్లలో ఉపయోగించిన ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీనే ఈ క్యాన్సర్ టీకాలోనూ వినియోగించడం గమనార్హం. ఈ టెక్నాలజీ ద్వారా శరీరంలోని కణాలకు క్యాన్సర్ కణాలపై దాడి చేసేలా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించే ప్రోటీన్లను తయారు చేసేలా శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను తొలుత పెద్దప్రేగు క్యాన్సర్ చికిత్స కోసం అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనితో పాటు వేగంగా వ్యాపించే మెదడు క్యాన్సర్ (గ్లియోబ్లాస్టోమా), కంటి క్యాన్సర్ సహా కొన్ని రకాల చర్మ క్యాన్సర్లకు (మెలనోమా) కూడా వ్యాక్సిన్లను అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా?

హైదరాబాద్,సెప్టెంబర్ 8(ఆర్ఎన్ఎ):

మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు- ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ- ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు- వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

# ఉల్లికి మద్దతు ధర ఇవ్వాలి

**(మొదటి పేజీ తరువాయి)**

మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు. ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు- ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది.

# ఎపిలో భారీగాఐఎఎస్‌ల బదిలీలు

**(మొదటి పేజీ తరువాయి)**

అలాగే పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆరోగ్య శాఖ కార్యదర్శిగా సౌరవ్ గౌర్‌ను బదిలీ చేశారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనాను నియమించారు. ఆయనకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను బదిలీ చేశారు. ఐఏఎస్‌ల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు గత కొన్ని రోజులుగా తీవ్ర కసరత్తు చేశారు. బాగా పని చేసిన వారిని ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ మేరకు తితిదే ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

**(మొదటి పేజీ తరువాయి)** కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాకు చంద్రబాబు నాయుడు ఫోన్ చేశారు.. రాష్ట్రంలో యూరియా సరఫరాపై సమీక్ష నిర్వహించిన సీఎం.. సమావేశం మధ్యలోనే జేపీ నడ్డాకు ఫోన చేశారు.. కాకినాడ తీరానికి వచ్చే నౌకలో 7 వేగన్లు.. ఏపీకి కేటాయించాలని కోరారు.. దీనిపై సానుకూలంగా స్పందించారట నడ్డా.. ఇక, దీంతో, రాష్ట్రానికి 17,293 మెట్రిక్ టన్నుల యూరియాను కాకినాడ పోర్టులో దిగుమతికి జీవో జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యుద్ధప్రాతిపదికన యూరియాను పంపాలని అధికారులను ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని స్పష్టం చేశారు..ఇక, రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని మంత్రి అచ్చెన్నాయుడికి తెలిపారు అధికారులు.. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అచ్చెన్నాయుడు.. ఎరువుల కేటాయింపు అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడటం వలనే రాష్ట్రానికి యూరియా కేటాయింపు జరిగిందన్నారు.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.. మరోవైపు, రబీ సీజన్ కు కేంద్రం 9.3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రాష్ట్రానికి కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు.రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై చంద్రబాబు ఆరా తీశారు. ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సమీక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# భారత్ ఫస్ట్ మా నినాదం

**(మొదటి పేజీ తరువాయి)**

మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025కు ఆంధ్రప్రదేశ్ మంత్రి, యువ నేత నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిగిన కీలక ప్రశ్నలకు లోకేష్ స్పష్టమైన సమాధానం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్డీఏ అభ్యర్థిని మేము సపోర్ట్ చేస్తామని అన్నారు. సరైన సమయం, సరైన స్థలం, సరైన నాయకత్వం అన్నీ కలిస్తేనే గొప్ప మార్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అది ఉపరాష్ట్రపతి ఎన్నికలైనా, ఇతర ఎన్నికలైనా మా స్టాండ్ క్లియర్‌గా ఎన్డీఏ అభ్యర్థికే ఉన్నట్లు- తెలిపారు. ఎన్డీఏ మొదట తమ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత, తన ఎంపీలతో కలిసి ఢిల్లీలో సీపీ రాధాకృష్ణన్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు- లోకేష్ గుర్తు చేశారు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరుని తర్వాత ప్రకటించిందని అన్నారు. అప్పటికే టీడీపీ మద్దతు సీపీఆర్‌కు ప్రకటించినట్లు- చెప్పారు. మేము సీపీఆర్‌కి సపోర్ట్ చేస్తున్నామని వాళ్లకు తెలుసు. అయినా, వాళ్లు కావాలనే పొలిటికల్ గేమ్ ఆడుతున్నారని, అలాంటి రాజకీయాలకు మేము లొంగమని లోకేష్ స్పష్టం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వ్యక్తి. తెలుగు వ్యక్తికి మీరు ప్రాధాన్యత ఇస్తారా లేదా జాతీయ రాజకీయాలా అని అడిగినప్పుడు, లోకేష్ టీడీపీ స్లోగన్.. భారత్ ఫస్ట్ అని పేర్కొన్నారు. మా ఎజెండా




భారత్ ఫస్ట్. ఇది చాలా క్లియర్. దేశాన్ని ముందుండి నడిపించే నాయకత్వానికి మేము సపోర్ట్ చేస్తామన్నారు. మోదీ నాయకత్వానికి 100 శాతం మద్దతు ఇస్తామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల వల్ల మా ఫోకస్ మారదని లోకేష్ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లోకి వస్తారా అని ప్రశ్నించినప్పుడు..లోకేష్ చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని వివరించారు. చంద్రబాబు రెండు కళ్లూ ఆంధ్రప్రదేశ్‌పైనే ఉన్నాయని, ఆయన లక్ష్యం ఒకటే. ఆంధ్రప్రదేశ్‌ని నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడం. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మేము గల్లీ లీడర్స్, ఢిల్లీ లీడర్స్ కాదన్నారు. మాకు గల్లీ పొలిటిక్స్ ఇష్టం. మా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా గోల్ అని రూమర్స్‌కి ఫుల్‌స్టాప్ పెట్టారు. 2029 ఎన్నికల వరకు మేము ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తామన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని నారా లోకేశ్ సమర్థించారు. నూతన జాతీయ విద్యావిధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ ఎక్కడా హిందీ తప్పనిసరి అని చెప్పలేదని అన్నారు. 'నేను దిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాను. మాతృభాషలో బోధనపై దృష్టిపెట్టాలని ఆయన స్పష్టంగా చెప్పారు. ఒక భారతీయుడిగా మాతృభాష ప్రాధాన్యం నాకు తెలుసు. అలాగే హిందీ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలుసు' అని వ్యాఖ్యానించారు. తన సొంత అనుభవాన్ని లోకేశ్ వివరిస్తూ తాను కూడా మూడు భాషలు నేర్చుకున్నానని వెల్లడించారు. 'నేను మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థిని. నా కుమారుడు కూడా అదే పని చేస్తున్నారు. ఇవాళ పిల్లలు ఐదు భాషలు నేర్చుకుంటున్నారు. జర్మన్, జపనీస్ ఇలా ఎన్నో భాషలు ఉన్నాయి. అవి నేర్చుకుంటే ఆ దేశాల్లో పని చేయడానికి వీలవుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా దక్షిణాది భాషలు నేర్చుకోవాలా? అని ప్రశ్నించగా 'ఎందుకు నేర్చుకోకూడదు? ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో ఒడియా, తమిళ్, కన్నడ మాధ్యమాల్లో బోధించమని ఆదేశాలు జారీ చేస్తున్నాం. పిల్లలు తాము కోరుకునే భాష నేర్చుకోవాలి. రాజకీయ నిర్ణయాల ఆధారంగా అది జరగకూడదు' అని పేర్కొన్నారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగనున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**

వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా.

# నేపాల్‌లో రణరంగం...

**సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి**

సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం విధించిన నిషేధం నేపాల్‌ను రణరంగంగా మార్చింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండులో సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 42 మందికి పైగా గాయపడటంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ సహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిషేధిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా 'హమి నేపాల్' అనే సంస్థ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు సోమవారం ఉదయం ఖాట్మండులోని మైతిఘర్ వద్ద సమావేశమయ్యారు. "సోషల్ మీడియాను కాదు, అవినీతిని మూసేయండి," "మా భావప్రకటనా స్వేచ్ఛను హరించవద్దు" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ జెండాలు చేతబూని, జాతీయ గీతం ఆలపిస్తూ పార్లమెంట్ భవనం వైపు భారీ ర్యాలీగా కదిలారు.

ఆందోళనకారులు పార్లమెంట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను దాటుకుని లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు మొదట టియర్ గ్యాస్, వాటర్ కానన్లను ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో న్యూ బానేశ్వర్ ప్రాంతం దద్దరిల్లింది. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని సివిల్, ఎవరెస్ట్ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 9 మంది మరణించినట్లు సివిల్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహన్ చంద్ర రేగ్మి ధ్రువీకరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 9 సెప్టెంబర్ 2025



ప్రశంసా పత్రాలు అందుకున్న ఇసుకపల్లి జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులతో డాక్టర్ రవి కృష్ణ తదితరులు



ఆదివారం దేశభక్తి నృత్య ఉత్సవాలు చిన్నారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న డాక్టర్ రవి కృష్ణ

# కళారాధన లో ఉత్తేజ భరిత దేశ భక్తి బృంద నృత్యాలు..!





**అలరించిన ఆధునిక నృత్యాలు, ఉద్వేగ పూరిత ఏకపాత్రాభినయాలు.**

**సోమవారం ఉదయం సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో సంస్కృత శ్లోకాల పోటీలు.**

**8వ తేదీ మధ్యాహ్నం జూనియర్, సీనియర్ విభాగాలలో తెలుగు కవితా గానం పోటీలు.**























**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07:**
కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ , సంయుక్త నిర్వహణలో ఈనెల 1వ తేదీ నుండి జరుగుతున్న మాతృభూమికి కళార్చన పోటీలలో ఆదివారం ఆధునిక నృత్యాల పోటీలు, దేశభక్తి బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్, నేను నిన్ను వివరించిన శ్రీమన్నారాయణ నటరాజు విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో ఆదివారం నృత్య ఉత్సవాల్ని ప్రారంభించారు.
ప్రత్యేకమైన ఆకర్షణీయమైన రంగురంగుల దుస్తులలో, చక్కటి హావభావాలతో, వేగవంతమైన ఆధునిక సంగీతానికి అనుగుణంగా చేసిన నృత్య విన్యాసాలతో బాలల ప్రతిభ అధిక సంఖ్యలో హాజరైన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఉత్తేజం కలిగించిన దేశభక్తి బృంద నృత్యాలు.
ఆదివారం సాయంత్రం దేశభక్తి బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు. ఉత్తేజ పూరితమైన దేశభక్తి గీతాలకు ప్రదర్శించిన నృత్యాలు తిలకించిన ప్రేక్షకులను ఉద్వేగ భరితం చేసాయి .

**ఉద్వేగ పూరిత ఏకపాత్రాభినయాలు:**
బాలలు చత్రపతి శివాజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ ఏకపాత్రాభినయాలతో ఆహుతుల్ని తమ నటనా చాతుర్యంతో అలరించారు. ఈ పోటీలకు విజయవాడకు చెందిన శ్రీమన్నారాయణ న్యాయ నిర్ణేత గా వ్యవహరించారు. ఈ పోటీలను కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ , కార్యనిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్, అన్నెం శ్రీనివాసరెడ్డి,రంగనాథ్ కార్యవర్గ సభ్యులు డి.సీ.పీ. శర్మ, వి.వి. శివరామిరెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, నిర్వాహకులు మజీద్,మధు, వెంకటేశ్వర్లు సూర్య ఇస్మాయిల్ పర్యవేక్షించారు.

**సోమ వారం నిర్వహించే పోటీలు:**
సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో ఉదయం సంస్కృత శ్లోకాల పోటీలు, మధ్యాహ్నం జూనియర్, సీనియర్ విభాగాలలో తెలుగు కవిత గానం పోటీలు నిర్వహిస్తారు.

# జిల్లావ్యాప్తంగా రైతులందరికీ సరిపడా యూరియా అందించాలి.

**ఎరువుల కృత్రిమ కొరతను అరికట్టాలి.**

**కృత్రిమ కొరత సృష్టిస్తున్న ఎరువుల దుకాణాలను సీట్ చేసి పీడీ యాక్ట్ నమోదు చేయాలి.**

**సిపిఐ రైతు సంఘం డిమాండ్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:**
జిల్లావ్యాప్తంగా రైతులు ఎదుర్కొన్న అటువంటి యూరియా కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రం మార్కెట్ యార్డ్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ప్రారంభించి తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరధరామిరెడ్డిజిల్లా కార్యదర్శి సోమన్న సిపిఎం నాయకులు రామచంద్రుడు రైతు సంఘం నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఏ భాస్కర్ హాజరు అయినా ఈ నిరసన కార్యక్రమానికి నంద్యాల పట్టణ కార్యదర్శ కే ప్రసాదు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా దర్శన అధ్యక్షులు ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా రైతులు ఏరియా సమస్యను ఎదుర్కొంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా ఏరియా కొరత తీవ్రంగా ఉందని మంచి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నాం అని టీవీలలో పేపర్లలో జనాలను మభ్యపెట్టి ప్రభుత్వ పెద్దలు పబ్బం గడుపుకుంటున్నారని, నిజంగా కొరత అనేది లేకపోతే పోలీసులు పెట్టి రైతులకు ఏరియా పంచాల్సిన దుస్థితి ఎందుకు వచ్చింది ఏరియా కొరత ఉందని వ్యవసాయ అధికారులకు తెలియదా సమస్యలు పరిష్కరించాల్సిన వ్యవసాయ అధికారులు మా చేతుల్లో ఏం లేదని చేతులెత్తేయడం లేదా జిల్లాలో ఉన్నటువంటి మంత్రులు ఎమ్మెల్యేలు రైతు సేవ కేంద్రాల దగ్గర ఎరువుల దుకాణాల దగ్గర రైతులు పడే బాధలను కల్లారా గమనించండి విషయం అర్థం అవుతుంది సకాలంలో ఎరువులు అందించకుండా కాలయాపన చేసి సీజన్ అయిపోయిన తర్వాత ఎరువులు అందుబాటులో ఉంచి రైతులకు ఏమి ఉపయోగం చేతులు కాలాక ఆకులు పట్టుకుని ఏం లాభం కాబట్టి ప్రభుత్వ పెద్దలు అధికారులు వాస్తవాలు గమనించి ఎరువుల దుకాణాల్లో ఏరియా బస్సు 400 నుంచి 600 అమ్ముతున్న ఎరువుల దుకాణాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసి వారి లైసెన్సులు రద్దు చేయాలని సకాలంలో రైతులకు ఎరువులు అందించి రైతుల ఇబ్బందులు తీర్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ప్రభుత్వాలు అన్ని రైతులకు సకాలంలో విత్తనాలు అందించలేరు నకిలీ విత్తనాలను అరికట్టలేరు సీడ్ కంపెనీలు రైతులను చేస్తున్న మోసాలను అరికట్టలేరు పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేరు రైతులకు సకాలంలో సాగునీరు అందించలేదు కనీసం రైతులు పండించే పంటల కైనా ఎరువులు అందించి రైతుల కష్టాలను తీర్చే బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది కాబట్టి రైతుల సమస్యలను పరిష్కరించి ఏరియా కొరత లేకుండా చేయాలని సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో రుద్రవరం గోస్పాడు మహానంది మండలల నంద్యాల పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతియొద్దు.!

**...వినాయక మండలం వద్ద మాంసాహారం వడ్డించిన వారిపై చర్యలు తీసుకోవాలి.**

**బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07:**
రాష్ట్రంలో హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా చేయవద్దని నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఘాటుగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో వినాయక నిమజ్జనం సందర్భంగా వైసిపి నాయకులు మాంసాహార భోజనం పెట్టడం హిందువుల మనోభావాలు దెబ్బతినడమే అన్నారు. వైసిపి నాయకులకు హిందువులు అంటే ఎందుకు వివక్ష.గత వైసిపి ప్రభుత్వ హయంలో హిందూ దేవాలయాలు ధ్వంసం చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. మతమార్పిడి లు చేయడంతోనే ప్రజలు వైసిపి కి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారన్నారు.ఎవరి దేవుడు వారికి ముఖ్యమని ఏ దేవుళ్ళ పండుగలో వారి మనోభావాలు దెబ్బతీయకూడదని అన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సెట్టింగ్ వేసి పూజలు చేసినప్పుడు కూడా హిందువుల మనోభావాలు దెబ్బ తిన్నాయన్నారు. హిందూ దేవుళ్ల పై నమ్మకం లేకుంటే సైలెంట్ గా ఉండాలని ఇలాంటి కార్యక్రమాలకు వైసిపి నాయకులు పూనుకుంటే హిందువుల ఆగ్రహానికి గురికావలసిందే అన్నారు.నంది గామా లో మాంసాహారం వడ్డించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో హిందువుల పండుగల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

# సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు

## మొదటి విడుత డీఏ బకాయిల విడుదల

అమరావతి **సెప్టెంబర్ 8 ఆంధ్ర ప్రగతి** సీపీఎస్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. మొదటి విడుత డీఏ బకాయిలను విడుదల చేసింది ఏపీ ప్రభుత్వం. త్వరలోనే మిగిలిన సీపీఎస్ ఉద్యోగులు అందరికీ 90శాతం బకాయిలు చెల్లించేందుకు ఏర్పాట్లు చేసింది. సుమారు ఆరు విడుతలుగా ఈ మొత్తం చెల్లింపునకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ. 40వేల నుంచి రూ.70వేల వరకు సోమవారం వారి అకౌంట్లకు జమచేసింది ప్రభుత్వం. మిగిలిన వారికి ఆరు విడతల్లో అంటే ఒక్కో ఉద్యోగికి రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డీఏ బకాయిల విడుదల పట్ల ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోట్ల రాజేష్, నాపా ప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు.

# ఎరువులు అక్రమంగా నిల్వచేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయండి

## : మంత్రి నాదెండ్ల

అమరావతి **సెప్టెంబర్ 8 ఆంధ్ర ప్రగతి**
రాష్ట్రంలో ఎరువులను అక్రమంగా నిల్వ చేస్తూ, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాంటి అక్రమార్కులపై సాధారణ 6ఏ కేసులు కాకుండా, నేరుగా పీడీ యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో యూరియా కొరత ఉందంటూ వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా కథనాలు, రాజకీయ ప్రత్యర్థుల దుష్ప్రచారం కారణంగా రైతులు ఆందోళనకు గురై అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేస్తున్నారని, దీనివల్లే అక్కడక్కడా తాత్కాలిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ సీజన్‌లో జిల్లాకు 33,762 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటికే 32,757 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని, మరో రెండు రోజుల్లో అదనంగా 2,200 టన్నులు అందుబాటులోకి వస్తాయని గణాంకాలతో సహా తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అధికంగానే ఎరువులను అందించామని గుర్తుచేశారు.
ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వైఎస్ఆర్‌సీపీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తూ, యూరియా కొరతపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతు సంక్షేమంపై వైఎస్ఆర్‌సీపీకి చిత్తశుద్ధి ఉంటే, వారి హయాంలో కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.1674 కోట్ల బకాయిలను ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆ బకాయిలన్నీ చెల్లించి రైతులను

# పీజీ ఆర్ఎస్ అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలి.

## పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 284 అర్జీలు. -జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 08:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలకు బాధితులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ, డిఆర్డిఏపిడి తదితర అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలు పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి సిబ్బందిపై ఆధారపడకుండా స్వయంగా అధికారే బాధితులతో మాట్లాడి అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలు



పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోపల పరిష్కరించాలన్నారు. అనంతరం బాధితుల నుండి అర్జీలు స్వీకరించారు.

**పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన కొన్ని అర్జీలు.**

1.డోన్ మండలం, చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన వి. పుల్లమ్మ సర్వే నెంబర్ 181/4 లో 4 ఎకరాల భూమి తమ పేరు మీద ఉంది. ఈ భూమికి సంబంధించి 3.60 ఎకరాల భూమి మాత్రమే ఆన్లైన్ లో ఎక్కింది మిగతా 40 సెంట్లు ఆన్లైన్లో ఎక్కించాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

2.ఆత్మకూరు మండలం, వడ్లరామాపురం గ్రామానికి చెందిన కె. సరోజమ్మ సర్వేనెంబర్ 631 లో 1.45 ఎకరాల భూమి ఉంది. ఈ భూమికి కొత్త పాస్బుక్కులు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 3.పాణ్యం మండలం, కొండజూటూరు గ్రామానికి చెందిన కె. శ్రీనివాసరావు నంద్యాల ఆర్టీసీ డిపో నుండి గోరుకట్లకు వెళుతున్న బస్సును కొండజూటూరు గ్రామం వరకు బస్సుపంపాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 4.కొత్తపల్లి మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన కె.భారతి గత మూడు సంవత్సరాల క్రితం తనకు వస్తున్న వికలాంగుల పెన్షన్ను తొలగించడం జరిగిందని తిరిగి తనకు పెన్షన్ పునరుద్ధరించాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 284 అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మారెడ్డిని మర్యాద కొరకంగా కలిసిన ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08 :**ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్గా నంద్యాల పట్టణ టిడిపి అధ్యక్షులు మనియర్ ఖలీల్ అహ్మద్ నియమించబడిన సందర్భంగా, ఆయన నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ.. "తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు సముచిత స్థానం, గౌరవం, గుర్తింపు తప్పకుండా లభిస్తాయి. అందుకు మనియర్ ఖలీల్ అహ్మద్ నియామకమే నిదర్శనం" అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్గా పదవి లభించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాబు వలి, టిడిపి నాయకులు ఎన్.ఎస్.అబ్దుల్ వారిస్, నంద్యాల ఐటీడీపీ అధ్యక్షులు షేక్ బాబా ఫక్రుద్దీన్, మున్నా భాయ్, మదార్ వలి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:**పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్,టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 29 మంది లబ్ధిదారులకు 28 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 29 మందికి వచ్చిన 28 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే ఇప్పటివరకు 153 మంది లబ్ధిదారులకు కోటి 30 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లిపై వైసీపీ రాజకీయం చేయడం తగదు.

## -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.



**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 08:** ఉల్లిపై వైసీపీ నాయకులు రాజకీయం చేయడం తగదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు అన్నారు. ఉల్లి రైతులను అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులు డ్రామాలు చేస్తున్నారని. గతంలో అన్ని రకాలుగా మామిడి, కొకనట్, ధాన్యం వంటి వాటిని ప్రభుత్వం కొనుగోలు చేసిందిని. ప్రస్తుతం క్వింటాం ఉల్లిని రూ.1,200కు కొనుగోలు చేస్తుందని, ఇదివరకే సీఎం చంద్రబాబు ప్రకటించినట్లు గుర్తు చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ నాయకులు ఈ విషయంలో రాజకీయం చేస్తున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులకు నష్టం లేకుండా చూసుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. ఒక వైపు సంక్షేమం, మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు ఆహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు పని లేకుండా కేవలం రైతులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం పై బురదజల్లేందుకు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఎలాంటి సమస్య లేకున్నా ఏదో ఉన్నట్లు సృష్టించడంలో వైసీపీ నాయకులకు సాటి లేరని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# విజిలెన్స్ దాడులు కేసు నమోదు.



**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 08:** మహానంది మండలంలో ఆదివారం ఉమ్మడి కర్నూలు జిల్లా విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. మండలంలోని బుక్కాపురం గ్రామంలో నీ శ్రీ మహానందిస్వర ఫెర్టిలైజర్స్ షాప్, బైసాని ట్రేడర్స్ మరియు గాజులపల్లె లోని గోపారియా ఫర్టిలైజర్ షాప్ లపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఒక షాపుపై 6%ఋ% కేసు నమోదు చేయడంతో పాటు 26, 650 రూపాయల విలువ గల వంద బస్తాల యూరియా స్టాక్ ను అమ్మకుండా నిలుపుదల చేశారు. 266. 50 అమ్మాల్సి ఉండగా ఒక బస్తా యూరియా 300 రూపాయలకు విక్రయించడంతో కేసు నమోదు చేశామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. భైసాని ట్రేడర్స్ నందు ఉన్న స్టాక్ నిల్వలో ఈపాస్ మిషన్ నందు ఉన్న నిలువలో తేడా రావడంతో 5 లక్షల 93, 426 విలువగల 25. 47 టన్నులు, గాజుల పల్లెలోని గఫారియా ట్రేడర్స్ నందు కూడా స్టాక్ నిలువలు ఈపాస్ మిషన్లో తేడాలు ఉండడంతో 16 లక్షల 45, 650 విలువగల 57. 75 టన్నుల వివిధ రసాయినికి ఎరువులు సీజ్ చేసినట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా విజిలెన్స్ స్టాండ్ ఎన్ఫోర్స్మెంట్స్ ఎస్పై వెంకట ప్రసాద్, మరియు మహానంది మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి లు పేర్కొన్నారు.

# ఫ్రీ బస్సు పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి.

## రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 08:** మహిళలకు ఫ్రీ బస్సు పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజా రవాణా సరుకు రవాణా రంగంపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడిన డ్రైవర్లకు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సి ఐ టి యు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మండల కన్వీనర్ ఎవి.భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్ బి.నాగమద్దయ్య,పి.రామాంజనేయులు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు.డిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజు కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకున్న యువత ఉద్యోగాలు లేని నిరుద్యోగులు అనేకమంది రవాణా రంగంలో ఉపాధి పొందుతున్నారని వారన్నారు.కొంతమంది ప్రైవేట్ ఫైనాన్సర్స్ వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి బ్యాంకుల్లో లోన్లు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఇ.ఎం.ఐలు చెల్లిస్తూ కుటుంబాలను అతి భారంగా పోషించుకుంటున్నారని ఆ విధంగా జిల్లాలో సుమారు 30 వేల కుటుంబాలకు చెందిన లక్ష మందికి పైగా స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు.ప్రభుత్వం ఆగస్టు 15 నుండి అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లకు బాడుగలు తగ్గి వారి ఉపాధి పై తీవ్ర ప్రభావం పడిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు పథకానికి మేము వ్యతిరేకం కాదని అయితే ఆ పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25వేల రూపాయలు ఇచ్చి



ఆదుకోవాలని,నెలకు 12,000 ఇవ్వాలని,పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలపై ప్రభుత్వ పన్నులు తగ్గించి వాటి ధరలను అదుపు చేయాలని,2019లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని,ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని,వాహన కొనుగోలుకి బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని,వాహన రిజిస్ట్రేషన్లు,ఫిట్నెస్ సర్టిఫికెట్లు,డ్రైవింగ్ లైసెన్సులు టెస్టింగ్ చేసే ఆటోమేటిక్ సెన్సార్ ట్రాక్ సిస్టం ల ప్రైవేటీకరణ రద్దు చేసి ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పాత పద్ధతిలో ఆర్టీవోల పర్యవేక్షణలో ప్రభుత్వమే నిర్వహించాలి,కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డ్రైవర్ల మెడకు ఉరితాడు లాంటి భారత న్యాయ సంహిత 106(1) %డ% (2) సెక్షన్లు రద్దు చేసే విధంగా పార్లమెంట్లో మన ఎంపీల చేత డిమాండ్ చేయించాలని,యువగలం పాదయాత్ర సందర్భంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తండ్రి కుమారులు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటినా కూడా ఇంకా కమిటీలతో కాలయాపన చేస్తున్నారు తప్ప ఇంకెప్పుడు అమలు చేస్తారని వారు ప్రశ్నించారు.ఇప్పటికైనా హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని రాబోవు ఎన్నికలలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను సాగనంపడానికి కార్మికులను సమాయత్తం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్స్ యూనియన్ తిరుపాలు,నరసింహ, సీతా రాముడు,ఆటో యూనియన్ నాయకులు మద్దయ్య,మహేష్, బాలు,శేఖర్,సూరన్న,తిమ్మయ్య, చంద్ర,బాలకృష్ణ,వలి, బాబు,మద్దయ్య, రంగస్వామి,రామకృష్ణ, రామసుబ్బయ్య,శేఖర్, ప్రైవేట్ స్కూల్ బస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మద్దిలేటి స్వామి,నాయకులు ఖాసీం,నూర్ భాషా, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆటో డ్రైవర్ కి వాహన మిత్ర ద్వారా 25 వేల రూపాయలు ఇవ్వాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:** ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు రూ? 25000/-లు ఇవ్వాలని, వాహనమిత్ర పథకం కింది సంవత్సరానికి రూ? 25000/-లు ఇవ్వాలని, డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ఆర్టిఒ ఆఫీసులోనే కొనసాగించాలి. భారత న్యాయసంహిత (బి.యన్. యస్) 1-2 సెక్షన్లను రద్దుచేయాలని, ఓలా, ఊబర్, ర్యాపిడ్ యాప్లను రద్దుచేయాలని సిఐటియు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీగా ఆటోలతో ర్యాలీ నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చైన్ సింగ్ జిల్లా నాయకులు నాగరాజు, నరసింహ, ఇబ్రహీం, ఓబులేసు, వీరితో పాటు నంద్యాల సిరివెళ్ల మహానంది పాణ్యం మండలాల ఆటో డ్రైవర్లు వందమంది పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చైన్ సింగ్, నరసింహ, నాగరాజు, ఇబ్రహీం, ఓబ్లేసులు మాట్లాడుతూ ప్రభుత్వం స్త్రీశక్తి పథకం కిందా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం వల్ల ప్రయానికులనే నమ్ముకొని ఆటోలను నడుపుకుంటూ జీవనం చేస్తున్న లక్షలాదిగా వున్న ఆటో డ్రైవర్ల పరిస్థితి దీనంగా తయారైంది. ప్రయాణికులు లేక బాడుగలు తగ్గడం వల్ల కుటుంబపోషన ఇబ్బందికరంగా మారుతుంది. ప్రైవేట్ ఫైనాన్స్ కంతులు చెల్లించలేక ఇబ్బందిపడాల్సి వస్తుంది. ఉచిత బస్సులవల్ల నష్టపోతున్న లైసెన్సు కలిగిన ప్రతి ఆటోడ్రైవరుకు రూ? 25000/-లు ఇవ్వాలని, వాహన మిత్రపథకాన్ని అమలు చేస్తామన్న




ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదు. వెంటనే వాహన మిత్ర పథకాన్ని అమలుచేయాలని, రిజిస్ట్రేషన్లు ఫిట్నెస్ సర్టిఫికెట్లు డ్రైవింగ్ లైసెన్స్ టెస్టింగ్ చేసే ట్రాక్ లను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పి ఆటోమేటిక్ సెన్సార్ టెస్టింగ్ ట్రాక్ సిస్టం ద్వారా వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్స్, రిజిస్ట్రేషన్లు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆర్టీఏ కార్యాలయాల్లోనే డ్రైవింగ్, ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఎపి ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేశారు. ఇప్పటికే రవాణా రంగం వివిధ జీవోలతో సంక్షోభంలో ఉన్నది. పెరిగిన నిత్యవసర ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు ఇన్సూరెన్స్ రేట్లు గ్రీన్ టాక్సు లైఫ్ టాక్సు ఇలా అనేక రూపాల్లో ప్రభుత్వానికి చలానల రూపంలో వేలాది రూపాయలు చెల్లిస్తూ చాలీచాలని ఆదాయంతో వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు.

ప్రతి సంవత్సరం వాహనాల సామర్థ్యపరీక్షల కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుంది. మంత్రి లోకేష్ పాదయాత్ర సందర్భంగా డ్రైవర్లను అదుకుంటానని చెప్పాడు తప్ప ఇంతవరకు ఏవిదంగా అదుకుంటాడో తెలపలేదు. వాహన మిత్ర పథకం కింది సంవత్సరానికి 25000/-లు ఇవ్వాలని సిఐటియు విజ్ఞప్తి చేస్తున్నది. ఓలా, ఊభర్, ర్యాపిడ్ యాప్ల విచ్చలవిడిగ ఆటోడ్రైవర్లను దోపిడిచేస్తున్నారు. నిబందనలకు విరుద్దంగా రవాణ వాహనం కాని టూవీలర్ బైక్ పై ప్రయాణికులను చేరవేస్తున్నారు. వీటి వల్ల ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. తక్షణమే ప్రైవేట్ యాప్లను రద్దుచేసి ప్రభుత్వామే యాప్న నడపాలని సిఐటియు గా డిమాండ్ చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రండి.

## పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తాం. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల/కర్నూలు, సెప్టెంబరు, 08:**
నంద్యాల జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పారిశ్రామికవేత్తలకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సూచించారు. సోమవారం కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీలోని సోమిశెట్టి తనీష్ కన్వెన్షన్ హాల్లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి.భరత్, ఏపిఐఐసి డైరెక్టర్ అభిషేక్ కిషోర్, కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....నంద్యాల జిల్లాకు 1/3 వంతు వ్యవసాయపరంగా చాలా పంటలు పండించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా నంద్యాల జిల్లాలో పండించే నంద్యాల సన్నా రకం బియ్యం రాష్ట్రంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా మిర్చి, జొన్న, అరటి పండ్ల పెంపకం చేపట్టడం జరుగుతోందన్నారు. వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలకు పుష్కల అవకాశాలు ఉన్నాయన్నారు. బనగానపల్లె నియోజకవర్గం వైపు ఎక్కువ శాతం సున్నపురాయి, ఇనుప ఖనిజాల వ్యాపార నిర్వహణ చేపట్టడం జరుగుతోందన్నారు. అదేవిధంగా 33 శాతం అటవీ సంపదతో జిల్లా వ్యాపార పర్యావరణ పరంగా మెరుగైన స్థానంలో ఉందన్నారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తికి వ్యవసాయ అనుబంధ రంగాల నుండి 42 శాతం, పర్యాటకం పరంగా ఎక్కువ శాతం పురాతన దేవాలయాలు ఉండడం వలన 39 శాతం సర్వీసెస్ రంగం ద్వారా అందే అవకాశం ఉందన్నారు. ఇంకా పరిశ్రమల పరంగా 19 శాతం మేరకు సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ఏ జిల్లాలో అయితే పరిశ్రమలు పెద్ద ఎత్తున ముందుకు వెళ్తాయో ఆ జిల్లా అన్ని రంగాల్లో ముందుండే అవకాశం ఉంటుందన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు పరిశ్రమలు తదితర రంగాల్లో 50 శాతం అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నంద్యాల జిల్లాలో





7 సిమెంటు కర్మాగారాలు ఉండడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లాలో వ్యవసాయం మరియు ఆహార ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు అనుకూల అవకాశాలు ఉన్నాయని సదరు కేంద్రాల ఏర్పాటు పై దృష్టి సారించాలని కలెక్టర్ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సూచించారు. జిల్లాలో ఏ విధమైన పరిశ్రమ ఏర్పాటుకైన జిల్లా యంత్రాంగం వైపు నుండి పూర్తి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో కూడా నూతన సాంకేతికతను అవలంబించుకుంటూ ఇంకా ఎక్కువ శాతం పరిశ్రమల స్థాపనకు కృషి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.
అంతకుముందు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి.భరత్ ఉమ్మడి జిల్లాను పారిశ్రామికంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ అంశాల పై మంత్రి వివరించారు. అనంతరం నిరుద్యోగ యువత రూపొందించిన కర్నూల్ కెరియర్స్ వెబ్సైట్ ను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా అందుకు సంబంధించిన పోస్టర్లను ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో కలిసి మంత్రి ఆవిష్కరించారు.
కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్‌లు మరియు మోజోన్ ల గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు.

## ఇమామ్‌లు మరియు మోజోన్ లను ఆదుకున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం.
## టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం " ఇమామ్‌లుకు మరియు మోజోన్ లకు గౌరవ వేతనం / ప్రోత్సాహకం" అనే పథకాన్ని ప్రారంభించిందని. టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు.
ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్, ఏపీ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఇమాముల సంఘం నంద్యాల అధ్యక్షులు అంజాద్ భాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం. "ఇమామ్‌లు మరియు మౌజాయిన్‌లకు గౌరవ వేతనం / ప్రోత్సాహకం" పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.90.00 కోట్లు (రూపాయలు తొంభై కోట్లు మాత్రమే) బడ్జెట్‌లో కేటాయించిందని, దీనిని ప్రభుత్వం ఇంకా మంజూరు చేయాల్సి ఉందన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మసీదుల్లో విధులు నిర్వహిస్తున్న ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాల కోసం గతు ప్రభుత్వంలో నిలిచిపోయిన రూ.45 కోట్ల



రూపాయల నిధులను మంజూరు చేసిందని. ఈ ప్రతిష్టాత్మక నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10,000 మందికి లబ్ది చేకూరుతుందని ,5,000 మంది ఇమాములు, 5,000 మంది మౌజన్లు గత ఆరు నెలల గౌరవ వేతనాన్ని అందుకోనున్నారని. "చంద్రన్న ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, వైసిపి లో పెట్టిన బకాయిలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లించింది అని పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని వైసిపి ప్రభుత్వం విస్మరించడంతో 11 సీట్లకే పరిమితం అయ్యిందన్నారు తెలుగుదేశం పార్టీ హయంలో



కడప లో హజ్ హౌస్ నిర్మిస్తే వైఎస్ జగన్ ప్రభుత్వం లో కనీసం సున్నం కూడా కొట్టలేకపోయినా వైసిపి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. హజ్ యాత్రకు మైనార్టీలకు లక్ష రూపాయలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె దక్కుతుందన్నారు. హైదరాబాద్ లో హజ్ హౌస్ నిర్మించాలని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళడంతో 100 కోట్లతో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టారన్నారని. మైనార్టీల సంక్షేమానికి కట్టుబడేది తెలుగుదేశం పార్టీ అని వైసిపి నాయకులు గుర్తించాలన్నారు.



# ఇమామ్, మౌజన్ వేతనాల కోసం..
# వైఎస్ఆర్‌సిపి నిరసన ర్యాలీ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:**



నంద్యాల పట్టణంలో వైఎస్ఆర్సిపి నిర్వహించిన ర్యాలీకి నాయకత్వం వహించిన ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ ఇమామ్ మరియు మౌజన్‌లకు బకాయిపడిన గౌరవ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. అత్యంత ముఖ్యంగా, ముస్లిం మత పెద్దలైన ఇమామ్‌లకు నెలకు రూ. 10,000, మౌజన్‌లకు నెలకు రూ. 5,000 గౌరవ వేతనాన్ని గత 11 నెలలుగా ప్రభుత్వం నిలిపివేసిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం "దోచుకోవడం, దాచుకోవడం" తప్ప ప్రజలకు ఏ విధంగానూ మంచి చేయడం లేదని ఇసాక్ బాషా విమర్శించారు. ఎన్నికల సమయంలో మైనారిటీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆయన పేర్కొన్నారు. బకాయి ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసనకారులు ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని, జాయింట్ కలెక్టర్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ మబున్నిస, నంద్యాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు అమీర్, నంద్యాల జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షబీర్ హుస్సేన్, స్టేట్ మైనారిటీ సెక్రటరీ ఎస్.కె. యూనిస్ భాష, స్టేట్ మైనారిటీ జనరల్ సెక్రటరీ అంజాద్ అలీతో పాటు కౌన్సిలర్లు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల వైకల్య శాతం తగ్గించడంపై నిరసన.

## డిజేబుల్డ్ లైట్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఏపీ అధ్యక్షుడు బిపి మస్తాన్వలి. -వికలాంగుల సేవా సమిత్ అధ్యక్షులు మరియదాస్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:**
నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈ నెల 8 వ తేదీన సోమవారం డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, వికలాంగుల ఆదరణ సేవా సమిత్ అధ్యక్షులు మరియదాసు ఆధ్వర్యంలో వైకల్య శాతం తగ్గింపు పై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మస్తాన్ వలి, మరియదాసు మాట్లాడుతూ..దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ల విషయంలో వైకల్య శాతం తగ్గించడం వలన అర్హులైన దివ్యాంగులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. పుట్టుక తో వివిధ రకాల వైకల్యాలతో పుట్టిన దివ్యాంగులకు వయస్సు రీత్యా వైకల్యం పెరగాలే కానీ ఉద్దేశ పూర్వకం గా తగ్గించడం మంచి పద్ధతి కాదని, 2009 నుండి 2019 వరకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం సదరం సర్టిఫికెట్లను మంజూరు చేసి తదుపరి స్లాబ్ సిస్టం ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రీ - వెరిఫికేషన్ కార్యక్రమంలో వైద్యులకు కు అవగాహన లేక పోలియో ఉన్న దివ్యాంగులకు కూడా వైకల్య శాతాన్ని భారీగా





తగ్గించి, తొలగించడం దీనివలన,రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది దివ్యాంగులు ఆవేదన చెందుతున్నారు. అనర్హులను తొలగించే కార్యక్రమంలో అర్హులైన దివ్యాంగులకు వైద్యులు ఉద్దేశ్యపూర్వకంగా వైకల్యా శాతాన్ని తగ్గించడం వలన అర్హులైన దివ్యాంగులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,ప్రవేశపెట్టే వివిధ రకాల సంక్షేమ పథకాలు, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, వివిధ రకాల ఉపకరణాలు, భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక,వసతులు,విద్య,వైద్యం ఉపాధి, రక్షణ తదితర రంగా ల్లో అవకాశాలను పొందలేని పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరలో కూటమి ప్రభుత్వం 1.07 లక్షల విలువ గల త్రీ వీలర్ స్కూటీలను 875 మందికి ఉచితంగా పంపిణీ చేస్తామన్న తరుణంలో వైకల్యశాతాన్ని తగ్గించడం వలన వయస్సురీత్యా ఎక్కువ మంది దివ్యాంగులు వినియో గించు కోలేని పరిస్థితి,అలాగే 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని రూపొందించిన లక్ష్యా లను ప్రభుత్వం లక్షలాది మంది,దివ్యాంగులకు సత్వర న్యాయం జరిగేలా ప్రక్షాళనలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రుద్రవరం మండ ల మహిళా అధ్యక్షురాలు శివ నాగమ్మ, రుద్రవరం మండల అధ్యక్షులు అబ్దుల్, సభ్యులు ఖాదర్ బాషా,గోపాల్,ఎల్లయ్య, సత్తార్ బాషా, లింగమ్మ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బైరెడ్డి శబరి చొరవతో బేతంచర్లలో కొండవీడు ఎక్స్ప్రెస్ కు స్టాపేజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 08:**



నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవతో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు బేతంచర్లలో కొండవీడు ఎక్ ప్రెస్ రైలుకు సెప్టెంబర్ 10వ తేదీ నుండి స్టాపేజ్ పునరుద్ధరణ చేయడం జరిగింది. కరోనా సమయంలో బేతంచెర్ల రైల్వే స్టేషన్ లో తీసివేసిన స్టాపేజ్ నీ పునరిదంచబడిందని సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. రైలు నెంబర్ 17211 మచిలీపట్నం నుండి యశ్వంత్పూర్ కి వెళ్ళే రైలు బేతంచర్లలో సెప్టెంబర్ నెలలో 10వ తేదీ నుండి రాత్రి 12:34 నిమిషాల కు బేతంచర్లలో ఆగుతుందనీ, రైలు నెంబర్ 17212 యశ్వంత్పూర్ నుండి మచిలీపట్నం కు వెళ్ళే రైలు 11వ తేదీ నుండి రాత్రి 9 గంటల 19 నిముషాలకు బేతంచర్లలో ఆగుతుందని ఆమె తెలిపారు. విజయవాడ, బెంగళూరు వెళ్ళడానికి బేతంచర్లలో స్టాపేజ్ ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని బేతంచర్ల వాసులు ఈ రైలుకు స్టాపేజ్ ని వినియోగించుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. కోవిడ్ నేపథ్యం లో రైల్వే అధికారులు అర్ధరాత్రికి బేతంచర్ల కు చేరే రైళ్లకు స్టాపేజ్ నీ తీసివేయబడిందని. ఐదు సంవత్సరాల తర్వాత మళ్ళీ ఈ రైలుకు తన అభ్యర్ధన మేరకు స్టాపేజ్ ను దక్షిణ మధ్య రైల్వే అధికారులు పునరుద్దరణ చేయడం, బేతంచర్ల వాసులు ఈ స్టాపేజ్ తో రాత్రి వేళల్లో ఇటు విజయవాడకు, అటు బెంగళూరుకు వెళ్ళడానికి సౌలభ్యంగా ఉంటుందన్నారు. బేతంచెర్ల ప్రజలు, ప్రజాసంఘాలు, వ్యాపార, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

# వైసిపి ఫేక్ వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్సీ ఫైనాన్స్ చైర్మెన్ ఆకే పోగు ప్రభాకర్.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 08:**



కర్నూల్ లో ఉల్లి రైతుల కన్నెర్ర %ఒ% ఉల్లి సర్కార్ లొల్లి అని 6-9-2025 నాడు ఈనాడు ,సాక్షి దినపత్రిక లో వచ్చిన ప్రచురణపై రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ చైర్మన్ ప్రభాకర్ వివరణ ఇచ్చారు. ఎస్సీ ఫైనాన్స్ చైర్మెన్ మాట్లాడుతూ.. ఉల్లి సర్కార్ లొల్లి అని కర్నూల్ దినపత్రిక లో ప్రచురిస్తూ ఉల్లి క్వింటా 1200 రూపాయలు ప్రకటించిన రైతుకు దక్కడం లేదు అందుకు రైతులు జాతీయ రహదారి పై బైటాయించి ఆందోళన చేశారని ప్రచురించడం జరిగింది. ఈ విషయం మీద వివరణ ఇస్తూ జాయింట్ కలెక్టర్ రైతుల తో ముఖ్యమంత్రి చర్యలను వివరిస్తూ 26-8-2025 నుంచి ఉల్లి క్వింటా 1200 రూపాయలు వెచ్చించి మార్కెటింగ్ మార్క్ ఫేడ్ ద్వారా కొనుగోలు చెయ్యడం ప్రారంభించి నేటికి 1139 టన్నులు కొనుగోలు చేసింది ఐతే 6-9-2025 నుంచి ధరల వ్యత్యాస కారణంగా 1200 కన్న తక్కువ ధర పొందిన రైతుకు మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం మార్క్ ఫేడ్ ద్వారా చెల్లించేందుకు చర్యలు తీసుకొని అందులో భాగంగానే 6-9-2025 న 775 టన్నుల ఉల్లికి వ్యత్యాస ధర చెల్లిస్తామని అమలు చేస్తారని తెలిపారు ఐతే ముందు రెండు రోజులు మార్కెట్ కి సెలవు రావడం తో అధిక మొత్తంలో సుమారు 16,598 క్వింటాళ్ల ఉల్లి రావడం జరిగింది. గత ఏడు తో పోలిస్తే ఈసారి ఆగస్టు,సెప్టెంబర్ నెలలో ఉల్లి అధిక మొత్తంలో రావడం జరిగింది గత సంవత్సరం ఆగస్టు నెలలో 17,102 క్వింటాల్ రాగా ఈ సంవత్సరం 40,785 క్వింటాళ్ల ఉల్లి 3 రెట్లు అధికంగా వచ్చింది అలాగే గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో 6811 క్వింటాల్ రాగా ఈ ఏడాది 27137 క్వింటాల్ వచ్చింది అంటే దాదాపు 4 రెట్లు అధికంగా వచ్చిందని తెలిపారు. అని అయితే ఈ విషయాన్ని రైతులకు జాయింట్ కలెక్టర్ కులకసంగా వివరించి రైతులకు మార్కెట్ లో ఎలాంటి ఇబ్బంది రాకుండా వ్యాపారులకు అమ్ముకున్న ఉల్లి ధర వ్యత్యాసానికి 1200 రూపాయల చొప్పున ప్రభుత్వమే చెల్లించి రైతు బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు అలాగే ఆదివారం కూడా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. దానితో రైతులు ఆందోళన విరమించారు అంతే కాకుండా రైతులకు మార్కెట్లో ఇబ్బంది కలగకుండా సురక్షిత త్రాగు నీరు మరియు ఇస్కాన్ వారి సహాయం తో భోజన సదుపాయం కల్పించడం జరుగుతుంది అని రైతుల ఉల్లి తడవకుండా టెంట్లు మరియు వారికి కొనుగోలుకు వీలుగా టోకెన్లు జారీ మరియు కొనుగోలు చెల్లింపులు విషయంలో ఇతర జిల్లాల కమిటీల సింబంధితో పర్యవేక్షణ చర్యలు తీసుకున్నాం అని, ఇది రైతు ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు బాగు కోసం ఎంత నష్టం అయినా భరించి రైతు శ్రేయస్సు కోసం పాటు పడే వ్యక్తి అని ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి సాహసం మన బాబు చేస్తున్నారని రైతుల బాగు కోసం నిరంతరం తపించే వ్యక్తి అని ప్రతిపక్షాల దుష్ప్రచారాలు నమ్మొద్దని ప్రతి రైతుకు న్యాయం చేస్తారని రైతన్నల కోసం ఎంత ఖర్చు అయినా భరించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అలాగే యూరియా విషయంలో కూడా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని యూరియా పూర్తి స్థాయిలో అందుబాటు లో ఉంచింది అని చైర్మెన్ మీడియా ముఖంగా వివరించడం జరిగింది.

# కర్నూల్ సర్వజన వైద్యశాల నందు ఎమర్జెన్సీ లో బెడ్లను పెంచాలి.

### సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.



పి. మహమ్మద్ రఫీ,సామాజిక కార్యకర్త, డోన్.

**ఆంధ్ర ప్రగతి కర్నూల్ సెప్టెంబర్ 08:** కర్నూల్ సర్వజన వైద్యశాల నందు ఎమర్జెన్సీ (కాజువాలిటీ )లో బెడ్లను పెంచే విధంగా చేసి వచ్చే పేషెంట్లకు అనుగుణంగా స్టాఫ్ ను పెంచాలని అలాగే మన ముఖ్యమంత్రి సార్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా స్వర్ణంధ్ర, స్వచ్ఛంధ్ర భాగంగా కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ ను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ నందు తపాల సెక్షన్లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే సిఎం గారికి పోస్ట్ చేశానని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ఈసందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లడూతూకర్నూల్ సర్వజన వైద్యశాల నందు ఎమర్జెన్సీ (కాజువాలిటీ )లో వచ్చే పేషెంట్లను ఒకే బెడ్ పై ఇద్దరు నుంచి ముగ్గరిని కూర్చోబెట్టి వైద్యం చేస్తున్న పరిస్థితి ఉన్నది.కావున కర్నూల్ సర్వజన వైద్యశాల నందు ఎమర్జెన్సీ (కాజువాలిటీ )లో బెడ్లను పెంచే విధంగా చేసి వచ్చే పేషెంట్లకు అనుగుణంగా స్టాఫ్ ను పెంచాలని అయన కోరారు. వైద్యశాలనందు స్ట్రక్చర్ కోసం వీల్ చైర్ కోసం అక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అవి కూడా ఇంకా కొన్ని అందుబాటులో ఉండే విధంగా చేయించాలని కోరారు. అలాగే మన గౌరవ ముఖ్యమంత్రి సార్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర భాగంగా కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ ను పరిశు భ్రంగా చెయ్యాలని కోరారు. పరిశుభ్రతపై పేషెంట్లకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చేయాలని వారు కోరారు.

# శ్లోకాలు,కవితా గానం లో ప్రతిభ చూపిన విద్యార్థులు.

ప్రముఖ తెలుగు కవుల కవితలను భావయుక్తంగా గానం చేసిన బాలలు.

సంస్కృత శ్లోకాలను రాగయుక్తంగా ఆలాపించిన చిన్నారులు.

మాతృభూమికి కళార్చనలో 8వ రోజు పోటీలు.

మంగళవారం తెలుగు,హిందీ,ఆంగ్ల భాషలలో జూనియర్, సీనియర్ విభాగాలలో వ్యాసరచన పోటీలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:**



కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో,నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ ల సంయుక్త నిర్వహణలో ఈనెల 1వ తేదీ నుండి పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా సోమ వారం నిర్వహించిన సంస్కృత శ్లోకాలు,కవితా గానం పోటీలలో విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. రెండు అంశాలలో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ప్రముఖ ఆధునిక తెలుగు కవుల కవితలను భావ యుక్తంగా గానం చేశారు. కఠినమైన సంస్కృత శ్లోకాలను అలవోకగా, రాగ యుక్తంగా ఆలాపించారు. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, నిర్వాహకులు వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్ పోటీలను పర్యవేక్షించగా,వివిధ పోటీలకు ప్రసాద్,గోపాలకృష్ణ, కమలాకర్, నీలకంఠమాచారి, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# నంద్యాలలోఘనంగా.. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం.

రోగులు పూర్తిస్థాయిలో కోలుకోవడంలో ఫిజియోథెరపీ వైద్యులది కీలక పాత్ర: డాక్టర్ రవి కృష్ణ.

సీనియర్ ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ శివ బాలి రెడ్డి కి జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవ సత్కారం.

ఫిజియోథెరపిస్టులకు వైద్యులుగా గుర్తింపు ఇస్తూ నూతన కేంద్ర చట్టం. ఫిజియోథెరపిస్టుల సంఘం ప్రతినిధులు డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, డాక్టర్ రోహిణి విజయ్.




ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేస్తున్న డాక్టర్ రవి కృష్ణ , ఫిజియోథెరపీ సంఘం




డాక్టర్ శివబాలిరెడ్డి ని సత్కరిస్తున్న డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఫిజియోథెరపీ సంఘం ప్రతినిధులు.



డాక్టర్ రోహిణి విజయ్ ను సత్కరిస్తున్న నంద్యాల ఫిజియోథెరపీ సంఘం ప్రతినిధులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:**

ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం ను నంద్యాల ఫిజియోథెరపిస్టుల సంఘం కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,నంద్యాల ఫిజియోథెరపిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రోగుల చికిత్సలో పూర్తిస్థాయిలో కోలుకోవడంలో ఫిజియోథెరపీ వైద్యులది కీలక పాత్ర అని అన్నారు.ప్రతి వైద్య విభాగంలో ఫిజియోథెరపీ సేవల అవసరం ఉంటుందన్నారు. ఇండియన్ ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, నంద్యాల జిల్లా ఫిజియోథెరపిస్ట్ సంఘం కన్వీనర్ డాక్టర్ రోహిణి విజయ్ మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టులను అలైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ యాక్ట్ 2021 ప్రకారం డాక్టర్లుగా గుర్తింపునిచ్చిందని తెలిపారు.ఆపరేషన్ ముందు, తర్వాత కూడా ఫిజియోథెరపీ అవసరం అని, దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం ఫిజియోథెరపీలో ఉందని తెలిపారు. నంద్యాల జిల్లాకు చెందిన డాక్టర్ కాటసాని శివ బాలిరెడ్డి ఇప్పటివరకు 3 పుస్తకాలు, 10 అధ్యాయాలు జాతీయస్థాయి పుస్తకాలలో, 5 అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధనా పత్రాలు వెలువరించారని, ఫిజియోథెరపీ రంగంతో పాటు సైకాలజీ ,సోషల్ వర్క్, డైట్ అండ్ న్యూట్రిషన్ మరియు హాస్పిటల్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ రంగాలలోనూ ఆయనకు ప్రత్యేక పరిజ్ఞానం ఉన్నదని, ప్రస్తుతం సంస్కృతి యూనివర్సిటీలో పీహెచ్ డి రీసర్చ్ స్కాలర్ గా విశిష్ట పరిశోధనలను కొనసాగిస్తూ ఫిజియోథెరపీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడుతూ ఈ సందర్భంగా డాక్టర్ శివ బాలిరెడ్డి ని ఘనంగా సత్కరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివపాలిరెడ్డి, డాక్టర్ రోహిణి విజయ్ లతో పాటు నంద్యాల ఫిజియోథెరపిస్టు వైద్యులు డాక్టర్ రామచంద్ర, డాక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, డాక్టర్ యాస్మిన్, డాక్టర్ వసుధ, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ మధు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 128 ఫిర్యాదులు.

విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.

ఫిర్యాదులు పునరావృతం కాకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించండి.

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ సెప్టెంబర్ 08:**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 128 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామానికి చెందిన ఎస్.చంద్రమ్మ తనకు జరిగిన అన్యాయాన్ని పిజిఆర్ఎస్ నందు జిల్లా ఎస్పీ కి విన్నవించుకునేందుకు రాగా నడవలేని పరిస్థితిలో ఉన్న చంద్రమ్మ పరిస్థితిని చూసి జిల్లా ఎస్పీ ఆమె వద్దకే వచ్చి సమస్యను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోని చట్ట పరిధిలో పరిష్కరిస్తానని ఆమెకు భరోసా కల్పించడం జరిగింది. అనంతరం సంబంధిత అధికారులతో సెల్ఫోన్ ద్వారా మాట్లాడి చట్టపరిధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.
ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.
1).పాములపాడు మండలం వేంపెంట గ్రామానికి చెందిన యర్రసాని.నవీన్ అయిన నేను యర్రసాని.సాయిప్రసాద్ దగ్గర నుండి 90 సెంట్ల పొలమును తొమ్మిది లక్షల రూపాయలు పూర్తిగా చెల్లించి 2022 సంవత్సరంలో అగ్రిమెంట్ వ్రాయించుకోవడం జరిగింది. అప్పటినుండి రిజిస్ట్రేషన్ చేయించకుండా కాలయాపన చేస్తూ మేము సాగు చేస్తున్న పొలం నుండి దౌర్జన్యంగా గెంటివేయడం జరిగిందని మాకు న్యాయం చేయండని వేంపెంట గ్రామానికి చెందిన %%. నవీన్ తండ్రి అయిన వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
2).నాకు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి సంఘ తమిళ మరియు సుల్తాన్ ఖాన్ అనే వ్యక్తులు నా వద్ద ఆరు లక్షల రూపాయలు తీసుకొని జాబ్ ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా నన్ను మోసం చేశారని నాకు న్యాయం చేయండని సిరివెళ్ల గ్రామానికి చెందిన దక్క. నడిపి చింతలన్న జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
3).నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామానికి చెందిన షేక్ ఖాజా అనే వ్యక్తికి 3,30,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. మా పరిస్థితి బాగోలేక నా డబ్బులు నాకు తిరిగి ఇవ్వమని అడిగితే దుర్భాషలాడుతూ చంపుతానని బెదిరిస్తున్నాడని ముసలిదానినైన నాకు సహాయం చేయండని అదే గ్రామానికి చెందిన చంద్రమ్మ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# విజయవంతంగా ముగిసిన మధుమణి చెవి,ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల వైద్య శిబిరం.

వందమందికి ఉచిత శస్త్ర చికిత్సలు. -ఐదు రోజులలో వెయ్యి మందికి ఉచిత ఓపిడి సేవలు.

అవసరమైన వారికి రక్త పరీక్షలు, వినికిడి పరీక్షలు చేసి ప్రతి ఒక్కరికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ.

50 లక్షల విలువ చేసే వైద్య సేవలు పేదలకు ఉచితంగా అందజేసిన మధుమణి ఆసుపత్రి.

భవిష్యత్తులో కూడా ప్రతి ఏటా నిర్వహిస్తామని ప్రకటించిన డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ మణిదీప్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:**
మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ప్రముఖ ఈ.ఎన్.టి. వైద్యులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ మరియు డాక్టర్ నాగమణి ల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న 35 వ ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల వైద్య శిబిరం ఆదివారం సాయంత్రం ముగిసింది. ఈ శిబిరంలో మొత్తం 100 మంది కి శస్త్ర చికిత్సలు, వెయ్యి మందికి ఓపిడిలో ఉచితంగా చూడడం జరిగింది. అవసరమైన రక్త పరీక్షలు, వినికిడి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 50 లక్షల విలువైన వైద్య సేవలు నిరుపేదలకు అందించారు. మధుమణి చారిటబుల్ సొసైటీ సహకారంతో డాక్టర్ మధుసూ ధన్ రావు తల్లిదండ్రులు చిత్తలూరు వెంకట శెట్టి, పులమ్మ ల జ్ఞాపకార్థం ఈ శిబిరం ప్రతి ఏటా గత 34 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో మధు మణి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ మణిదీప్,డాక్టర్ రోహిత్, డాక్టర్ సురేఖ లతో పాటు దేశంలో వివిధ నగరాలకు చెందిన ప్రముఖ చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్స నిపుణులు చెందిన డాక్టర్ దూబే,డాక్టర్ సంజయ్ అగర్వాల్, డాక్టర్ నంజుండప్ప,డాక్టర్ శ్రీనివాసమూర్తి, డాక్టర్ హర్షద్ హుస్సేన్, డాక్టర్ పలని అప్పన్,డాక్టర్ విద్యాసాగర్,డాక్టర్ శ్రీపతి నాయుడు పాల్గొని ఉచిత శస్త్ర చికిత్సలు చేశారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన అనస్తీషియా సేవలు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మాధవి, డాక్టర్ వంశీ అందజేశారు.శిబిరం ముగింపు సందర్భంగా డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా తమ మధు మణి చారిటబుల్ సొసైటీ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం ప్రతిఏటా నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మధుమణి ఆసుపత్రి వైద్య సేవలు నంద్యాల వైద్యులకు గర్వకారణం అన్నారు. ఈ స్థాయి ఉచిత సేవలు దేశంలో మరెక్కడ లేనివిధంగా నంద్యాలలో మాత్రమే నిర్వహిస్తున్నారని కొనియాడారు.



శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్న డాక్టర్ మధుసూదనరావు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్ర ప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 9 సెప్టెంబర్ 2025

# లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

**ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 08:**
ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా



వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించేస్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ
అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్దిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి. చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

# క్రీడలను విస్మరించిన కార్పోరేట్ స్కూళ్లు

## ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి

**ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 08:**
పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్ట్‌మెంట్ లాంటి గదుల్లో చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం



రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి. అలాగే ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు.

# ఎక్కడా యూరియా కొరత లేదు

## నిల్వ చేసుకోవాలన్న ఆలోచన వద్దు

## రైతులకు మంత్రి అచ్చన్నాయుడు సూచన

**ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 08:**
ఏడాది అంతటికి ఒకేసారి యూరియా నిల్వ చేసుకోవాలనే రైతులు ఆలోచనతోనే యూరియా సమస్య తలెత్తిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు. ఎకరాకు 25 కేజీల యూరియా వాడాలని సూచించారు. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25 కేజీల చొప్పున మూడు విడుతలుగా రైతులకు అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కొరతపై



అన్నదాతలు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. సోమవారం శ్రీకాకుళం రూరల్ మండలం తండెంవలస గ్రామంలో ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే, యూరియా పంపిణీ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఇది వ్యవసాయ శాస్త్రజ్ఞుల సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. దేశంలో దీనికి సంబంధించిన సర్వేలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచనలు చేశాయని వివరించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఈ సంవత్సరం 70శాతం మార్క్‌ఫెడ్‌కు, 30 శాతం ప్రైవేట్ షాపులకు కేటాయించారని గుర్తుచేశారు. యూరియా రాదేమోనని మూడు విడతల్లో వేయాల్సిన దానిని ఒకేసారి అన్నదాతలు తీసుకుని నిల్వ చేయడంతోనే యూరియా సమస్య వచ్చిందని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. అవసరమైతే ఇంటింటికీ యూరియా ఇస్తామని వెల్లడించారు. రూ.300 కంటే ఎక్కువకు యూరియా అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# 15 నెలల కూటమి పాలనతో.. 15 ఏళ్ల భవితకు పునాది.!

## మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి.

**ఆర్థిక కష్టాలను దాటి సూపర్ 6 - సూపర్ సక్సస్ చేశాం.**

**అనంత సూపర్ సిక్స్ %-% సూపర్ సక్సస్ సభను విజయవంతం చేయాలని పిలుపు.**

**ప్రజలకు ఆర్థికంగా అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.**

**వైసీపీ అన్నదాత పోరుకు రైతన్నల నుంచి స్పందన కరువు.**

**వైసీపీ ప్రతిపక్షం కాదు.. ఒక విష వృక్షం.**

**నాడు రైతు పంట బీమాకు ఎగనామం పెట్టి నేడు నీతులు చెబుతోన్న వైసీపీ.**

**ఆంధ్ర ప్రగతి అమరావతి/నంద్యాల జిల్లా సెప్టెంబర్ 08:**
నేడు ప్రజలకు సంక్షేమం – అభివృద్ధితో కూడిన సుపరిపాలన అందించడంలో గత 15 నెలల్లో కూటమి ప్రభుత్వం సూపర్ సక్సస్ అయ్యిందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి, కష్టాలను ఎదురీది, సూపర్ 6 ను సూపర్ సక్సస్ చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతుంటే, వైసీపీ నేతల్లో నేడు గుబులు మొదలయ్యిందన్నారు. దీంతో రాష్ట్రంలో ఏదో జరగకూడనిది జరిగిపోతుందని, పదేపదే తన సొంత మీడియా, సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని అభివృద్ధి నిరోధకారిగా మారి వైసీపీ కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసే పనిలో నిమగ్నమై ఉంది.కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మాత్రం వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మే పరిస్థితి ఎంతమాత్రం లేరనే విషయం ఇప్పటికైనా గుర్తించాలన్నారు.
రాష్ట్రంలో వైసీపీ ప్రధాన రాజకీయ ప్రత్యర్థిగా ఉన్నప్పటికీ, భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రాభివృద్ధి విషయంలో అందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం తన ఉనికి కాపాడుకోవడం, స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను సైతం వైసీపీ మార్కు బ్లాక్ మెయిల్ రాజకీయాలతో అడ్డుకుంటుంది.. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు కనీస మౌలిక అవసరాలను కూడా అందించలేని దయనీయ స్థితిలో చేష్టలుడిగి చూస్తూ ఉన్న వైసీపీ ప్రభుత్వం నేడు క్షేత్ర స్థాయిలో జరిగే ప్రతీ అంశానికి స్పందించే కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం దురదృష్టకరం.. కేవలం కూటమి ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా రోజుకో అజెండా, పూటకో అంశం తీసుకుని ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రతిపక్షం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

**వైసీపీ ప్రతిపక్షం కాదు.. ఒక విష వృక్షం.**

కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలుతో



దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం నేడు రాష్ట్రంలో ప్రజలకు అందుతోంది. అయినప్పటికీ అధికారం చేపట్టిన తొలి రోజు నుంచే ప్రతిపక్ష వైసీపీ తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలు, కుట్ర రాజకీయాలకు పాల్పడుతూనే ఉంది. రాష్ట్రంలో 63 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రతీ నెలా ఇంటివద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం తీసుకొచ్చాం.. మరే రాష్ట్రంలోనూ లేని విధంగా కేవలం ఒక్క పెన్షన్ లకే మన రాష్ట్రంలో ఒక్క ఏడాదిలోనే రూ.33,000 కోట్లు ఖర్చు చేశాం. తల్లికి వందనం పథకంతో రూ.10 వేల కోట్లతో ఒక్కో విద్యార్థికి రూ.15 వేల చొప్పున మొత్తం 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో జమ చేసి, కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా వారందరికీ వర్తింప చేశాం.. దీపం-2 పథకం ద్వారా ఉచిత సిలిండర్లు ఇచ్చి వంటింటి ఖర్చు తగ్గించాం. ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం ద్వారా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇప్పటికి 2 కోట్ల రాయితీ సిలిండర్లు దీపం పథకం కింద ఇవ్వడం జరిగింది. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించి, త్వరలో నియామకాలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

**వైసీపీ అన్నదాత పోరుకు రైతన్నల నుంచి స్పందన కరువు.**

కొత్త భిచ్చగాడు పొద్దెరగడన్నట్లుగా నేడు వైసీపీ నేతలు.. అన్నదాత పోరు పేరుతో రైతులను రెచ్చగొట్టేందుకు సరికొత్త నాటకానికి తెరతీశారు. అయితే ఈ కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో రైతన్నల నుంచి స్పందన కరువయ్యింది. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని భావించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నేడు కూటమి ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతిస్తోంది.. ఇప్పటికే కూటమి ప్రభుత్వం సూపర్ 6 హామీల్లో అమలులో భాగంగా అన్నదాత సుఖీభవను విజయవంతంగా అమలు చేసి చూపింది.. ప్రతీ రైతుకు మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు... 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించడం జరిగింది... నేడు అన్నదాత పోరంటూ కపట నాటకం ఆడుతున్న వైసీపీ ప్రభుత్వం.. అధికారంలో ఉన్న 5 ఏళ్ల కాలంలో 3 ఏళ్ల పాటు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు రైతు వాటా కింద నయాపైసా చెల్లించకుండా రైతుల పంట బీమాకు ఎగనామం పెట్టిన వైసీపీ నేడు నీతులు వల్లిస్తోందన్నారు.

**రైతులు ఆందోళన వద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది.**

రాష్ట్రంలో యూరియా కొరత, ఉల్లి ధరలు తగ్గడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను గుర్తిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు.. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ అధికారులు, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ సక్రమంగా సాగుతోంది.. అయితే వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంతో, రైతులు తీవ్ర ఆందోళనకు గురికావడంతో పాటు, కొన్నిసార్లు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేసే పరిస్థితులు నెలకొనడంతో క్షేత్రస్థాయిలో కృత్రిమ కొరత కారణమవుతోంది. ఈ నేపథ్యంలో బ్లాక్ మార్కెట్ కు ఆస్కారం లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతుందన్నారు.. అదే సమయంలో రాబోయే రోజుల్లో రాష్ట్రానికి మరిన్ని యూరియా నిల్వలు రానున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా వ్యక్తం చేశారు. అదే సమయంలో ఉల్లి రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు సహకరిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వమే రూ. 1200 కు క్వింటాళ్లు ఉల్లిని కొనుగోలు చేస్తుందన్నారు. అంతకు మించి ఉల్లి ధర తగ్గకుండా చూడాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించడం జరిగింది. వరుస వర్షాలతో ఉల్లి పంట దెబ్బతినడం, నాణ్యతా ప్రమాణాలు తగ్గడం కూడా ఉల్లి ధరల పతనానికి కారణమని, అయినప్పటికీ పూర్తి స్థాయిలో ఉల్లి రైతులను ఆదుకుంటామని మంత్రి తెలిపారు..

# ఒకే చోట శ్రీలీల, కార్తీక్ ఆర్యన్ కుటుంబాలు..

## డేటింగ్ వార్తలకు మళ్లీ రెక్కలు



బాలీవుడ్ యువ కథానాయకుడు కార్తీక్ ఆర్యన్, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ శ్రీలీల మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ వస్తున్న వార్తలకు మరింత బలం చేకూరింది. కేవలం తెరపైనే కాకుండా, తెర వెనుక కూడా వీరిద్దరి మధ్య ప్రత్యేక అనుబంధం ఉందని జరుగుతున్న ప్రచారానికి తాజాగా జరిగిన ఓ సంఘటన ఆజ్యం పోసింది. ఇటీవల ముంబైలోని కార్తీక్ ఆర్యన్ నివాసంలో జరిగిన గణేశ్ వేడుకలకు శ్రీలీల తన కుటుంబంతో సహా హాజరయ్యారు. ఇరు కుటుంబాలు కలిసి పండుగ జరుపుకోవడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ప్రస్తుతం వీరిద్దరూ అనురాగ్ బసు దర్శకత్వంలో ఓ ప్రేమకథా చిత్రంలో కలిసి నటిస్తున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుంచి వీరి మధ్య స్నేహం కంటే ఎక్కువే ఉందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఏకంగా కార్తీక్ ఇంటికి శ్రీలీల తన కుటుంబాన్ని తీసుకురావడం ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది. ఈ వేడుకలో ఇద్దరూ తెలుపు రంగు దుస్తులు ధరించి ఒకరికొకరు జోడీగా కనిపించారు. ఇరు కుటుంబాలు కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా, గతంలో కార్తీక్ తల్లి మాల తివారీ చేసిన వ్యాఖ్యలను నెటిజన్లు గుర్తుచేసుకుంటున్నారు. మార్చిలో జరిగిన ఐఫా అవార్డుల వేడుకలో ఆమె మాట్లాడుతూ, "నా కొడుక్కి కోడలిగా ఓ మంచి డాక్టర్ రావాలి" అని తన మనసులోని మాటను బయటపెట్టారు. వృత్తిరీత్యా శ్రీలీల ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ కావడంతో, కార్తీక్ తల్లి కోరుకున్న కోడలు ఈమెనే అంటూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

# 'తెలుసు కదా' సినిమాపై రాశి ఖన్నా భావోద్వేగ పోస్ట్

యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'తెలుసు కదా' షూటింగ్ చివరి అంకానికి చేరుకుంది. ఈ సినిమాలో నటిస్తున్న హీరోయిన్ రాశి ఖన్నా తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను తాజాగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా సినిమాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ పంచుకున్నారు.
"కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా కొన్ని కథలు గుర్తుండిపోతాయి. 'తెలుసు కదా' అలాంటి కథే. ఈ సినిమా ప్రయాణం నాకు ఎంతో ప్రత్యేకం. ఈ జర్నీలో నాతో ఉన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మేం సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని రాశి ఖన్నా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆమె పోస్ట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.
ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన ఈ చిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతుండటం విశేషం. సిద్ధు సరసన రాశి ఖన్నాతో పాటు శ్రీనిధి శెట్టి కూడా మరో కథానాయికగా నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.
ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. భావోద్వేగాలకు పెద్దపీట వేస్తూ రూపొందుతున్న ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.




# రజనీతో నాకు పోటీ లేదు.. త్వరలోనే సినిమా

## : దుబాయ్‌లో కమల్ క్లారిటీ




దక్షిణ భారత సినీ పరిశ్రమలో కొన్ని దశాబ్దాలుగా అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న కల నిజం కాబోతోంది. ఇద్దరు మహానటులు, దిగ్గజాలు రజనీకాంత్, కమల్ హాసన్ మళ్లీ కలిసి ఒకే తెరపై కనిపించనున్నారు. దాదాపు 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ ఇద్దరూ కలిసి నటించబోతున్నట్లు స్వయంగా కమల్ హాసన్ అధికారికంగా ప్రకటించారు. దుబాయ్‌లో జరిగిన సైమా అవార్డుల వేడుకలో ఈ సంచలన ప్రకటన చేసి అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.
ఈ సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ.. "ఇన్నాళ్లూ ప్రజలే మా మధ్య పోటీని సృష్టించారు. కానీ, నా మిత్రుడు రజనీకాంత్‌తో నాకు ఎలాంటి విభేదాలు లేవు. మేమిద్దరం త్వరలోనే చేతులు కలపబోతున్నాం" అని స్పష్టం చేశారు. ఒకరి సినిమాలను మరొకరం నిర్మించుకోవాలని కూడా గతంలో ప్రయత్నించామని ఆయన గుర్తుచేసుకున్నారు. కమల్ మాటల్లోని విశ్వాసం చూస్తుంటే, ఈ భారీ ప్రాజెక్ట్ అతి త్వరలోనే పట్టాలెక్కడం ఖాయమనిపిస్తోంది.

# అలా చేయడం పొరపాటే.. చాలా నేర్చుకున్నా

## : బెల్లంకొండ



టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ఇప్పుడు కిష్కింధపురి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. హారర్ కామెడీ జోనర్ లో కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాగా రానున్న ఆ మూవీ సెప్టెంబర్ 12వ తేదీన రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో బెల్లంకొండ ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉన్నారు. కిష్కింధపురితో మంచి కమ్ బ్యాక్ ఇస్తాననే నమ్మకంతో ఉన్న ఆయన.. వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంటున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. కిష్కింధపురి మూవీ విమర్శకులతోపాటు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. సినిమాను నిజాయితీగా తీశామని తెలిపారు. హర్రర్ అనుభవాన్ని భంగపరచకుండా కామెడీ అంశాలను చాలా జాగ్రత్తగా సమతుల్యం చేశామని చెప్పుకొచ్చారు. సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి ట్రైలర్ లోన విలన్ గుర్తింపును ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టామని తెలిపారు. అయితే మ్యూజిక్ కోసం మొదట ప్రముఖ అజనీష్ లోక్ నాథ్ ను సంప్రదించామని, కానీ అది కుదరలేదని చెప్పారు. అజనీష్ బిజీ షెడ్యూల్ వల్ల ఇతర ఎంపికలు పరిశీలించామని తెలిపారు. అయితే తాను రీమేక్ లు చేయడం పొరపాటు అని బెల్లంకొండ అంగీకరించారు. ఛత్రపతి, భైరవం సినిమాలు అనుకున్నంతగా వర్కవుట్ కాలేదని ఒప్పుకున్నారు. ఆ సినిమాల నుంచి నేర్చుకున్న పాఠాలు గురించి ఆలోచించానని బెల్లంకొండ శ్రీనివాస్ ఇంటర్వ్యూలో తెలిపారు. షూటింగ్ లు, ప్రమోషన్ల సమయంలో తన సహకారం లేదని ఇండస్ట్రీలో వస్తున్న రూమర్లను ప్రస్తావించారు. ఒకవేళ సహకారం లేకపోతే 65 పని దినాల్లో సినిమాను ఎలా పూర్తి చేస్తామని క్వశ్చన్ చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్టుల మధ్య మారాల్సి వచ్చిందని తెలిపారు. అంతేగాని, తాను ఎప్పుడూ షూటింగ్ పై ఫోకస్ పెడతానన్నారు. ఇక కిష్కింధపురి విషయానికొస్తే.. కౌశిక్ పగళ్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇప్పటికే బెల్లంకొండ, అనుపమ కాంబినేషన్ లో వచ్చిన రాక్షసుడు మూవీ మంచి హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. మరి ఇప్పుడు కిష్కింధపురి ఎలా ఉంటుందో వేచి చూడాలి.



# సోషల్ మీడియా వేధింపులు..

## పోలీసులను ఆశ్రయించిన నటి సుధ

సోషల్ మీడియాలో తనను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారంటూ సినీ నటి రంగ సుధ పోలీసులను ఆశ్రయించారు. తన వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను ఆన్‌లైన్‌లో పెట్టి వేధిస్తున్న రాధాకృష్ణ అనే వ్యక్తిపై ఆమె హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈరోజు ఫిర్యాదు చేశారు.గతంలో తామిద్దరం సన్నిహితంగా ఉన్న సమయంలో తీసిన ప్రైవేట్ ఫొటోలు, వీడియోలను బయటపెడతానంటూ రాధాకృష్ణ కొంతకాలంగా తనను బెదిరిస్తున్నాడని రంగ సుధ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం రాధాకృష్ణతో పాటు కొన్ని ట్విట్టర్ ఖాతాల నుంచి కూడా తనపై అభ్యంతరకరమైన పోస్టులు పెడుతూ వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఆమె పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.నటి రంగ సుధ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు వారు తెలిపారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ మహిళల గౌరవానికి భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. కాగా, గతంలో రంగ సుధ, రాధాకృష్ణ మధ్య సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది.